క్లుప్తంగా

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు

పెంబి: జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు పెంబి ఎంపీపీ కవిత, మండల సర్పంచ్‌లు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెకు తమ వంతు ఆర్థికసాయం రూ.9,500 అందజేశారు. సమ్మెతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని.. ప్రభుత్వం కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సర్పంచ్‌లు సుధాకర్, మహేందర్, సుదర్శన్, వసంత్ తదితరులు ఉన్నారు.

కేంద్రమంత్రికి వినతి

భైంసాటౌన్: భైంసాలో పశువైద్యశాలకు నిధులు కేటాయించాలని బీజేపీ నియోజకవర్గ నాయకులు పవార్ రామారావుపటేల్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని రాహుల్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి పరుషోత్తం రూపాలాకు వినతిపత్రం అందజేశారు. వైద్యశాలకు రూ.కోటి నిధులు కేటాయించడంతోపాటు డిజిటల్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

మొరం తరలిస్తే చర్యలు



తవ్వకం పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్

నర్సాపూర్(జి): అక్రమంగా మొరం, ఇసుక తవ్వినా.. తరలించినా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 27వ కాళేశ్వరం ప్యాకేజీ కెనాల్ చుట్టూ మొరం తవ్వగా ఏర్పడిన గుంతలను ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీఓ అల్లాడి వనజ, ఎస్సై పాకాల గీత, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఐ వేణుగోపాల్, ఏపీఓ సుగుణ, ఎఫ్‌బీఓ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

కుంటాల: మండల కేంద్రంలో చైల్డ్ ఫండ్ ఇండియా–లింక్‌వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో సోమవారం సుఖవ్యాధులు, హెచ్ఐవీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సమత, లింక్‌వర్కర్లు భోజన్న, పర్వా, శశికళ, ఆశా కార్యకర్త దేవకి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



కుంటాలలో పరిశీలిస్తున్న సోమలింగారెడ్డి

కుంటాల: వచ్చే రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో సోమలింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఓలా, కుంటాల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలతోపాటు దెబ్బతిన్న మొక్కజొన్న, నువ్వు, వరి పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేవారు. వారి వెంట ఏఈవోలు మహేశ్, శ్రీధర్, గణేశ్, ప్రగతి తదితరులు ఉన్నారు.

మండలంలో అకాల వర్షం

లక్ష్మణచాంద: మండలంలో సోమవారం సాయంత్రం వర్షం కురువడంతో పలు చోట్ల పంట కుప్పలు తడిసిపోయాయి. అప్పటివరకు ఎండగా ఉండి ఒక్కసారిగా వర్షం కురువడంతో రైతులు ఇబ్బంది పడ్డారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

ఖానాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ నేత భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సుర్జాపూర్‌కు వచ్చిన ఆయనకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.ఐదు వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అనంతరం తర్లపాడ్‌లో సర్పంచ్ పెద్ది గోదావరి, నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. సాబిర్, నరేందర్, ఏనుగుల రాజేశ్వర్, బుచ్చాగౌడ్, శ్రీకాంత్, ఎలగడప లక్ష్మణ్, సాగర్, ఎర్రన్న, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఆశ్రమ వార్షికోత్సవం



వేడుకలో పాల్గొన్న భక్తులు

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహేశ్వరానందగిరి భక్త సమాజ ఆశ్రమం ఆరో వార్షికోత్సవం సోమవారం ప్రారంభించారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య పరిశుద్ధానందగిరి స్వామి విశ్వనాథ క్షేత్ర పరాశరాశ్రమ సంస్థాపక పీఠాధిపతి వనస్థలిపురం వారు మునిపెల్లికి రావడంతో గ్రామస్తులు, భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామిజీ.. భక్తులకు ప్రవచనాలు చేశారు. బుధవారం వరకు వేడుకలు కొనసాగనున్నాయి.

బస్టాండ్‌లో సౌకర్యాలేవి?

- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- కానరాని తాగునీరు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



లోకేశ్వరం బస్టాండ్



నిరుపయోగంగా నీటి ట్యాంక్

లోకేశ్వరం: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వచ్చి వెళ్తుంటారు. నందిపేట్ నిజామాబాద్, భైంసా, నిర్మల్, ఆదిలాబాద్ పట్టణాలకు లోకేశ్వరం నుంచే వెళ్లాలి. ఎప్పుడూ ప్రయాణికులతో కిటకిటలాడే లోకేశ్వరం బస్టాండ్‌లో కూర్చొనేందుకు కుర్చీలు లేవు. నిర్వహణ సరిగా లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. కనీసం తాగునీరు ఏర్పాటు చేయలేదు. అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

నిరుపయోగంగా ట్యాంకు..

బస్టాండ్ ఆవరణలో మంచినీరు అందించేందుకు ట్యాంకు ఏర్పాటు చేశారు. కానీ ట్యాంకుకు నీటిని అందించే పంపు చెడిపోయి ఏళ్లు గడుస్తోంది. దీంతో బస్టాండ్‌లో తాగునీరు అందడం లేదు. ప్రయాణికులు పక్కనున్న హోటల్‌కు వెళ్లి తమ దాహం తీర్చుకుంటున్నారు. మహిళలు, పురుషులకు ఉన్న రెండు మరుగుదొడ్లలో నీరు రాకపోవడంతోపాటు చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా మారాయి. బస్టాండ్‌లో ఉన్న సిమెంట్ బెంచీలు శిథిలావస్థకు చేరాయి. కూర్చొనేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు



నిత్యం వందలాది మంది వచ్చే బస్టాండ్‌లో మరుగుదొడ్డి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఒంటికి, రెంటికి వెళ్లేందుకు కష్టాలు తప్పడం లేదు. అధికారులు స్పందించి మరుగుదొడ్లను ఉపయోగంలోకి తేవాలి.

– దేవన్న,రాయపూర్‌కాండ్లీ

తాగునీటి వసతి కల్పించండి



స్థానిక బస్టాండ్‌లో ట్యాంకు ఉన్నా.. సరఫరా చేసే పైపులైన్ దెబ్బతినడంతో మంచినీరు రావడం లేదు. దీంతో పక్కనున్న హోటల్‌కు వెళ్లి నీటిని తాగుతున్నాం. కనీసం తాగునీటిని అయినా ఏర్పాటు చేయాలి.

– నరహరి, వట్టోలి

ప్రయాణికుల సమస్యలు పరిష్కరిస్తాం

లోకేశ్వరం బస్టాండ్‌లో ట్యాంకు నీటిని సరఫరా చేసే పంపునకు మరమ్మతులు చేయిస్తాం. మరుగుదొడ్ల నిర్వహణకు టెండర్లు నిర్వహించాం. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా త్వరలో బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరిస్తాం.

– అమృత, భైంసా డిపో మేనేజర్

దళారులకు అమ్మి నష్టపోవద్దు

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్



కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్



కేంద్రం వద్ద లక్ష్మణచాంద ఎంపీపీ పద్మ, నేతలు

ఖానాపూర్: రైతులు పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలో రంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సువర్ణ, పుప్పాల శంకర్, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

కడెం: రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నవాబ్‌పేట్, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సర్పంచ్ విజయ, రాజన్న, తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంట విక్రయించాలని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని పుస్పూర్, నర్సింంహనగర్ తండా గ్రామాల్లోని డీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగెం నర్సయ్య, మండల వైస్ చైర్మన్ మామిడి నారాయణ్‌రెడ్డి, లింగాల పోతన్న, బీఆర్‌ఎస్ కమిటీ కన్వీనర్ శ్యాంసుందర్, బండి ప్రశాంత్, మోహన్‌రెడ్డి, సాయారెడ్డి, రాజు, నర్సారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద: మండలకేంద్రంతోపాటు మండలంలోని మల్లాపూర్, మాచాపూర్, మునిపెల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ అడ్వాల పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రమేశ్, మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి, గంగారాం, రాజు, గణేశ్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఓలాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం ప్రారంభించారు. సర్పంచ్ కనీష్‌ఫాతిమా, సీఈవో నాగభూషణం, శ్రీధర్‌గౌడ్, నారాయణ్‌రావుపటేల్, సదాశివపటేల్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని బొప్పారం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఇందులో సర్పంచ్ హరితారెడ్డి, ఉపసర్పంచ్ నరేశ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ గంగన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై శిక్షణ



మాట్లాడుతున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు స్వచ్ఛభారత్ మిషన్ రెండోవిడత కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షకులు అబుజర్, మధుమిత శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తమ గ్రామపంచాయతీ పరిధిలో ఇంకుడుగుంత, సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణం, మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి మరుగుదొడ్డికి రెండు గుంతలు ఉండేలా నిర్మించుకోవాలని చెప్పాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజల ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ సంతోశ్‌రెడ్డి, ఏఎస్సై వసంత్, ఏపీఓ లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాప్రతినిధులు గైర్హాజరు..

మండలంలో 32 గ్రామపంచాయతీలు ఉండగా.. కేవలం నాలుగైదు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. మిగతా ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు.

ఆలయానికి విరాళం

కడెం: మండలంలోని పాండ్వపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచముఖ హనుమాన్ ఆలయానికి పెంబి జెడ్పీటీసీ భుక్య జానుబా యి రూ.ఐదు వేలు విరాళంగా అందజేశారు. అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు గంగాధర్, గోపాల్‌రెడ్డి, తిరుమల్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

భైంసా: బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం వాగ్దేవి కోఆపరేటివ్ సొసైటీ సిబ్బంది గద్దల సాయిరాం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆలయ ఈవో విజయరామారావ్ ఆదేశాల మేరకు సొసైటీ సిబ్బంది సోమవారం బాసరలో బాధితుడి కుటుంబీకులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. రాజేందర్ తదితరులు ఉన్నారు.

హుండీ అందజేత

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్ రాజరాజేశ్వర ఆలయానికి సోమవారం భక్తులు గుగ్గిళ్ల అమృతాశంకర్‌గౌడ్ హుండీని విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి దాతలను సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. అర్చకులు ప్రశాంత్, కమిటీ సభ్యులు కిషన్, పెద్దనర్సయ్య, భూమన్నగౌడ్, భాస్కర్ ఉన్నారు.

పరామర్శ

కుంటాల: మండలకేంద్రానికి చెందిన భోగ గజ్జారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. బుచ్చన్న, ప్రకాశ్‌గౌడ్, మహేశ్వర్, సంతోశ్, నర్సాగౌడ్ ఉన్నారు.

పూర్వవైభవం తీసుకురావాలి



కరపత్రాలతో ఆచార్యులు, విద్యార్థులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలని సోలాపూర్ రాజేశ్వర్, కట్ట నాగచారి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్ శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో పాఠశాల పునఃప్రారంభానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 2023–24లో అధికంగా ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సయ్య, అల్లం భాస్కర్ పాల్గొన్నారు.

20వ రోజుకు వీవోఏల సమ్మె



ఖానాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వీవోఏలు

ముధోల్: వీవోఏలు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం 20వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో వీవోఏలు నిర్వహిస్తున్న సమ్మెకు సర్పంచ్‌లు మద్దతు తెలిపారు. సర్పంచ్‌లు విజేశ్, శ్వేతా, రవికిరణ్‌గౌడ్, రూపావిఠల్‌రెడ్డి, అశ్విని మైసాజీ, అమృత, మురళి, లావణ్య, బీఆర్‌ఎస్ నాయకులు గౌతమ్, వీవోఏ సంఘం అధ్యక్షులు కమిల రాజు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల వీవోఏలు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీవోఏలు జి.లావణ్య, పి.లావణ్య, స్వప్న, సురేశ్, రవీందర్, సుదర్శన్, పల్లవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న వీఓఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు సోమవారం సమ్మె శిబిరానికి చేరుకుని మద్దతు తెలిపారు. వీఓఏలు, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు సత్వరం పరిష్కరించాలని కోరారు.

బీజేపీ పథకాలను వివరించాలి

తానూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ నాయకులు మోహన్‌రావ్ పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని మొగ్లి గ్రామంలో బొస్లే మోహన్‌రావ్ పటేల్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. అంతకుముందు మోహన్‌రావ్‌పటేల్‌ను సన్మానించారు. జ్ఞానేశ్వర్, చక్రధర్‌పటేల్, గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత

తానూరు: మండలంలోని కోలూరు గ్రామానికి చెందిన డి.లక్ష్మణ్ అనే రైతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబసభ్యులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోగా రూ.ఐదు లక్షల చెక్కు మంజూరైంది. సోమవారం రైతువేదికలో ఏఈవో అంబదాస్ మృతుడి భార్య విజయలక్ష్మికి చెక్కు అందజేశారు.

అటెన్షన్ ప్లీజ్

ట్యాంకులను శుభ్రం చేయించరూ



కుభీర్: మండల కేంద్రంలో మూడు మినీ వాటర్‌ట్యాంకులు అపరిశుభ్రంగా మారాయి. యూనియన్ బ్యాంకు వద్ద మినీ వాటర్ ట్యాంక్‌తోపాటు మరో రెండు ట్యాంకుల వద్ద పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి:
విజయ్, కుభీర్ ఈవో,
ఫోన్: 73969 16252

సీఎం కప్ క్రీడలపై సమీక్ష



భైంసాలో స్థలం పరిశీలిస్తున్న అధికారులు

లక్ష్మణచాంద: సీఎం కప్ క్రీడల నిర్వహణపై సోమవారం మండల కేంద్రంలోని తన చాంబర్‌లో అధికారులతో ఎంపీపీ పద్మ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ లక్ష్మణచాంద ఎస్వీజీ డిగ్రీ కళాశాలలో ఈనెల 15,16,17 తేదీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, వాలీబాల్, లాంగ్‌జంప్, హైజంప్ పోటీలు నిర్వహిస్తారని.. ఆసక్తి కల్గిన వారు పాల్గొనాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో మోహన్, ఎంపీవో నసీరుద్దీన్, ఎంఈవో మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, హుస్సేన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండల స్థాయిలో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల కోసం సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్రీడా మైదానాన్ని అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, (పురుషులు), కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన 15 నుంచి 36 ఏళ్లలోపున్న అభ్యర్థులు ఎంఈవో కార్యాలయానికి గుర్తింపు కార్డుతో వచ్చి పేరు నమోదు చేసుకోవాలన్నారు. వారి వెంట ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఎంఈవో సుభాశ్, ఎంపీవో మోజంహుస్సేన్, గజానంద్, పోతన్న, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

సారంగపూర్: ఈనెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించే సీఎం కప్ క్రీడాపోటీలను పక్కాగా నిర్వహించాలని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన సమీక్షలో పోటీలపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ సంతోశ్‌రెడ్డి, కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాలు పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ గ్రంథాలను ప్రతీ పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ ధర్మ సమాజ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు రవీందర్ మహారాజ్ సోమవారం కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు ప్రవీణ్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, సుధాకర్, సాగర్, శేఖర్, అరవింద్, రాజు, సాయి మహారాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణం

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలో సోమవారం బీరప్ప కల్యాణం నిర్వహించారు. ఉదయం నుంచే కుర్మ సంఘం సభ్యులు బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా సందడి నెలకొంది. ఇంటికో బోనం తీసుకొచ్చి బీరప్పకు నైవేద్యం సమర్పించారు. గొర్రెలు, మేకల మంద ఆరోగ్యంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కుర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు జెడ్ల రాజారం, కుర్మ సంఘం గ్రామాధ్యక్షుడు చిన్న లింగన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులకు హాజరైన విద్యార్థులకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ జితేందర్ సహకారంతో వారం రోజుల పాటు ఉచితంగా పండ్లు అందిస్తారని కేంద్రం ఇన్‌చార్జి క్రాంతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కమిషనర్ రత్నాకర్‌రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

పారాలీగల్ వలంటీర్‌గా ఖానాపూర్‌వాసి

ఖానాపూర్: నిజామాబాద్ జిల్లా డిచ్‌పెల్లి మండలం లింగసముద్రం గ్రామంలో ఏర్పాటైన అగ్రిలీగల్ ఎయిడ్ క్లినిక్ పారాలీగల్ వలంటీర్ ఖానాపూర్ పట్టణానికి చెందిన గాంధారి నరేంద్రనాథ్ నియమితులయ్యారు. తెలంగాణ యూనివర్సిటీకి చెందిన న్యాయవిద్యార్థి నరేంద్రనాథ్‌కు నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రధాన న్యాయమూర్తి సునీత, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ఈ బాధ్యతలు అప్పగించారు. భూ సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో నష్టపోయిన రైతులకు ఈ కేంద్రం ద్వారా న్యాయ సహాయం అందిస్తారని నరేంద్రనాథ్ పేర్కొన్నారు.

కంటివెలుగు శిబిరం

ముధోల్: మండలంలోని రాంటెక్‌లో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ వచ్చలాబాయి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి భోజారాం, భుజంగరావు పాటిల్, డీఈవో సాయినాథ్, అప్తమాలజిస్ట్ రాజ్యం, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఎగ్గాం గ్రామంలో కంటివెలుగు వైద్య శిబిరాన్నిసర్పంచ్ సంజీవ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

ఈరోజు

హనుమాన్ చాలీసా పారాయణం చేయాలి

ఖానాపూర్: కర్ణాటక ఎన్నికల మెనిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటనపై చేపట్టే శాంతియుత నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ కాసవేణి ప్రణయ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భజరంగ్‌దళ్, విశ్వహిందూపరిషత్ పిలుపులో భాగంగా మంగళవారం రాత్రి ఏడు గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ప్రతి ఒక్కరూ చేయాలని కోరారు. ధర్మరక్షణకు చేపట్టే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

లోకేశ్వరం: భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డులో మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏవో గణేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఉద్యానశాఖ మాజీ కమిషనర్ పాల్గొంటారని.. ఆయిల్‌పాం పంట సాగుపై ఆసక్తి కల్గిన రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఖానాపూర్‌లో వార్డు సభలు

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులతో అన్ని వార్డుల్లో మంగళవారం వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రత్నాకర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు వార్డుల వారీగా సభలు ఉంటాయన్నారు. స్థానిక కౌన్సిలర్లు, కాలనీవాసులు, దరఖాస్తుదారులు హాజరు కావాలని కోరారు.